

# సంస్మరణ సభ

ది. 07-09-2025 ఆదివారం రోజున
సీపీఎం, యుటిఎఫ్ మాజీ సీనియర్ నాయకులు మా నాన్న గారు
కామ్రేడ్ ఎస్‌డి. జియావుద్దిన్ గారు
మృతి చెందారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

సంస్మరణ సభ:
ది. 21-09-2025 ఆదివారం ఉ. 9 గం.లకు
మంచికంటి ఫంక్షన్ హాల్ నందు జరుగును.
కావున తెలియపర్చనైనది.

కా॥ ఎస్‌డి. జియావుద్దిన్ గారు
మరణం ది. 07-09-2025
ఖమ్మం

ఇట్లు
కుటుంబ సభ్యులు
Contact No. 9490099339

కార్డు అందని వారు ఈ ప్రకటననే కార్డుగా భావించి రాగలరు.



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 37
సంచిక : 38
పేజీలు : 3

ఆదివారం, సెప్టెంబర్ 21, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఇసుక, మట్టి అక్రమ రవాణా

# నియంత్రణకు చర్యలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం**



**టి మీడియా, సెప్టెంబర్ 20,ఖమ్మం:**అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలోని ప్రతి మండలం వారీగా గ్రామీణ ప్రాంతాల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇసుక వనరులు, ఇతర గనుల వివరాలకు సంబంధించిన సర్వే రిపోర్టులు తయారు చేసి పకడ్బందీగా అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ రవాణా అంశంలో నియంత్రణ సాధించాలని, పత్రికలలో రెగ్యులర్ గా అక్రమ ఇసుక, మట్టి రవాణాపై వార్తలు వస్తున్నాయని, పెద్దగా స్పందన ఉండటం లేదని, దీనిని వెంటనే సవరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణా కోసం జారీ చేసిన అనుమతులను సమీక్షించుకొని నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, మనం జారీ చేసిన అనుమతులు మేరకే ఇసుక రవాణా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు.జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు పెంచాలని అన్నారు. అక్రమాల నియంత్రణకు పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. ఏ. శ్రీనివాస్, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, టి.జి.ఎం.డి.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వేడుకగా ఆర్జేసిలో ఫ్రెషర్స్ డే

**-ముఖ్య అతిథి గా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ**

**టీ మీడియా, సెప్టెంబర్ 20,ఖమ్మం** :స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక విద్యార్థుల కేరింతల మధ్య స్థానిక ఎం.బి. గార్డెన్స్ లో శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చన్నారు.ఖమ్మం నగరం లో గత 26 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తమ కళాశాల అనేక విజయాలు సాధించిందన్నారు.ఈ ప్రస్థానంలో బీకాం లో యూనివర్శిటీ గోల్డ్ మెడల్ సాధించిన ఘనత తమకే దక్కుతుం దన్నారు.అదేవిధంగా గత సంవత్సరం కూడా తమ కళాశాల రెండు గోల్డ్ మెడల్స్ ను సాధించినట్లు తెలిపారు.ఇది తమకు ఎంతో గర్వ కారణం అన్నారు.తమ కళాశాల ప్రారంభించిన నాటి నుండి 25వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణులై య్యారని,వారంతా వివిధ రంగాలలో స్థిర పడినట్లు తెలిపారు.కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు.అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు యూనివర్శిటీ గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు.విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు.పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలకు, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర%శీ%విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ,జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏ.లింగయ్య,ఎస్. లక్ష్మీపతి,డిగ్రీ ఇంచార్జీ ఆంజనేయులు లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## పింఛన్ పెంచుతావా లేక రాజీనామా చేస్తావా

**అనిల్ మాదిగ**



**టీ మీడియా, సెప్టెంబర్ 20 ముదిగొండ** :వల్లపురం,అమ్మపేట పంచాయతీ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొడ్డు అనిల్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారం కోసం రేవంత్ రెడ్డి 55 లక్షల మంది చేయూత పెన్షన్ దారుల ఓట్ల కోసం పింఛన్ పెంచుతామని మాట ఇచ్చి ఓట్లతో అధికారం కొచ్చి 22 నెలలు గడుస్తున్నా పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తూ వృద్ధులు వితంతువులు వికలాంగులు మోసం చేస్తున్నాడని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సీఎం రాజీనామా చేయాలనిపించను పెంచుకుంటే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని పింఛన్దారులు భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ గారు సారథ్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతామని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగు బుద్ధి చెప్పి తీరుతామని మాట్లాడడం జరిగింది ముట్టడి కార్యక్రమం అనంతరం అమ్మపేట పంచాయతీ కార్యాలయ లో కార్యదర్శి సనగారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అమ్మపేట కార్యదర్శి గారికి మరియు వల్లాపురం కార్యదర్శి గజ్జల అనిల్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు జొన్నలగడ్డ నాగ, అమ్మపేట గ్రామ అధ్యక్షులు ఊటుకూరి రామకృష్ణ, పాల్గొన్నారు.

# బ్యాంకర్లు సహకరించాలి



**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టి మీడియా, సెప్టెంబర్ 20,భద్రాద్రి కొత్తగూడెం**:ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి బ్యాంకర్ లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీణాల్ శ్రేష్ట తో కలిసి జిల్లాలో ఉన్న బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రుణాలు రికవరీ, పీఎం స్వానిధి రుణాలు,ఎఫ్.పి.ఒల ఏర్పాటు , ఇతర అంశాల పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా స ్ వ వా ఎ ే శా ని ్న నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరం 2291 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి సెప్టెంబర్ చివరి వరకు రూ.409.55 కోట్లు, 1416.09 కోట్ల రూపాయల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను 342.31 ఓట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు.రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తక్కువ పంట రుణాల పంపిణీ గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.స్వయం శక్తి సంఘాలకు చేపల పెంపకం యూనిట్లు, కౌజు పిట్టల పెంపకం తదితర యూనిట్ల స్థాపనకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలకు తక్కువగా రుణాలు అందించిన అన్ని బ్యాంకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న 3 నెలల కాలంలో 500 యూనిట్ల స్థాపనకు బ్యాంకర్లు సహకరించాలని ఆ దిశగా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామీణ ప్రాంతంలో బ్యాంకర్లకు అందాల్సిన గ్రూపు వివరాలు వెంటనే అందజేసేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాలలో సైతం మెప్మా బృందాల వివరాలు బ్యాంకులకు అందించి రుణాలు మంజూరి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.జిల్లా ప్రజలు అభివృద్ధి కోసం చేపట్టే యూనిట్ల స్థాపనకు అన్ని బ్యాంకులు సహకరించాలని యూనిట్లు స్థాపించడానికి ప్రజలు పెద్ద ఎత్తున

మిగతా 2లో



## సీతారామపురం ప్రాదమికోన్నత

## పాఠశాలలోఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు.

**టి మీడియా, సెప్టెంబర్ 20,దుమ్ముగూడెం:** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను దుమ్ముగూడెం మండలం సీతారామపురం మండల ప్రాదమికోన్నత పాఠశాలలో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు . పేరెంట్స్ , ఉపాధ్యాయునిలు , విద్యార్థినులు రంగురంగుల దుస్తుల్లో, విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయునిలు కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను తయారుచేసి వాటి చుట్టూ తిరుగుతూ.. బతుకమ్మ పాటలు పాడారు . పాఠశాల ఆవరణమంతా పండుగ శోభను సంతరించుకుంది . ఈ వేడుకలో తల్లిదండ్రులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . ఇది విద్యార్థులకు తమ సంస్కృతి , సంప్రదాయాలను పెద్దల నుంచి నేర్చుకోవడానికి మంచి అవకాశం కల్పించినట్లుగా తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోలెం సుజాత మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ఇది ప్రకృతిని , జీవితాన్ని పూజించే పండుగ అని,అలాగే మన సంస్కృతిని, వారసత్వాన్ని భావితరాలకు అందించడం చాలా అవసరమన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి ఇలా వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు .ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో వారి కుటుంబాలలో సాంస్కృతిక స్ఫూర్తిని , ఐకమత్యాన్ని పెంపొందించాలనేది ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమం ముగింపులో సాంప్రదాయ పద్ధతిలో పాఠశాల వెనుక ఉన్న నీటి వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూసం సునీత, వరలక్ష్మి,చిన్నక్క, శ్రీనివాస్ మరియు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వర్కర్లు లేక ఇబ్బందిపడుతున్నాం

### మేకల తండా స్కూల్ హెడ్మాస్టర్ వెంకటరమణ

### సంఘీభావం తెలిపిన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ బృందం

**టీ మీడియా, సెప్టెంబర్ 20, సింగరేణి (కారేపల్లి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు పాత జీవో ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాలల ఎదుట వర్కర్లు జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు శనివారం కు 9వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో వర్కర్లు లేక అవస్థలు పడుతున్నామని డైలీ వేజ్ వర్కర్ల వేతనాల చెల్లింపుకు 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను ప్రస్తుతం అమలు చేయాలని చూడటం విచారకరమన్నారు. జీవో 64తో వేతనాలు చెల్లిస్తే వర్కర్లకు సగం వేతనాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జీఓ నెంబర్ 64ను అమలకు పూనుకోని వేతనాలు తగ్గించే ప్రయత్నం చేయటం విచాకరమన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. అందోళన చేసిన ప్రతి సారి హామీ ఇవ్వటం అమలుకు నోచుకోక పోవటం జరుగుతుందన్నారు. సమ్మె 9వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు సంఘీభావం తెలిపిన వారిలో డిప్యూటీ వార్డెన్ ఇస్లావత్ హచ్యా నాయక్, సూర్య, భాస్కరరావు, బాదావత్ వీరన్న, తులసి దాస్, శ్రీరామ్, నాగేశ్వరరావు, చంద్రయ్య, సక్రాం, పి మోహన్, మోహన్, కనకదుర్గ, ప్రమీల, ద్రౌపతి, మానస, కళ్యాణి, భవాని, నీరజ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

**టి మీడియా, సెప్టెంబర్ 20, పినపాక ప్రతినిధి:**పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం 33కేవీ ఫీడర్ లో రెండవ 33కేవీ లైన్ పని జరుగుతున్నందున , 33కేవీ పవర్ సప్లై ఏకే మల్లారం నుండి తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ జి వేణుగోపాల్ తెలిపారు. అందుకనిపినపాక, కరకగూడెం మండలాల పరిధిలోని అన్ని ఏరియాలలో నేడు ( ఆదివారం)ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకుత్రీ ఫేజ్ కరెంటు ఉండదని, సింగిల్ ఫేజ్ కరెంటు మాత్రమే ఉంటుందన్నారు. త్రీఫేజ్ కరెంట్ విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలనికోరారు.

# క్రీడలు పోటీకి విద్యార్థులకు ట్రైనింగ్.

**టీ మీడియా, సెప్టెంబర్ 20 ముదిగొండ** :మండల కేంద్రమైన ముదిగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేపటి నుండి విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం ఎనిమిది గంటల నుండి పదకొండు గంటల వరకు నాలుగు రోజులు జూనియర్, సీనియర్ బ్యాచ్ గా విభజించి వారికి ట్రైనింగ్ ద్వారా కబడ్డీ, కోకో, వాలీ బాల్ లపై నైపుణ్యాన్ని నేర్పించి వారిని మంచి క్రీడాకారులు గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా త్వరలో మండల స్థాయిలో జరగబోయే క్రీడలకు ప్రధమ స్థానంలో నిలవాలని అందరూ కలిసి ఈ క్రీడల ట్రైనింగ్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంభపాటి శాంతి ఆదేశాల మేరకు పాఠశాల క్రీడల (స్పోర్ట్స్) పి.టి రామారావు అధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇట్టి కార్యక్రమానికి విద్యార్థుల కొరకు , ముదిగొండ మండల హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్,మర్లపాటి (బదర్స్) వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు రోజు రెండు అరిటి గెలలు, వంద బిసికెట్ ప్యాకెట్ లు వితరణ చేయనున్నారు. అదే విదంగా ఇంక ఏవరైనా దాతలు కూడా ముందుకు వచ్చి విద్యార్థులకు వారి సహయ సహకారాలు ( డ్రై ఫ్రూట్స్, స్ప్రౌట్స్, ఎనర్జీ డ్రింక్స్, పేద విద్యార్థులకు అయితే షఉస్ )



అందించాలని, ఈరోజు మనం చేసే మంచి రేపు మన విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ధైర్యాన్ని, భరోసా, సహాయం చేసే గుణగణాలకు పునాది వేసిన వాళ్ళం అవుతామని హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ కోరారు.

## హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు.

**టీ మీడియా, సెప్టెంబర్ 20 ముదిగొండ :** ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హై స్కూల్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టత, దాని చరిత్ర గురించి వివరించారు. బతుకమ్మ పండుగ సాంప్రదాయకంగా స్త్రీ సృష్టికి, భూమి ఫలవంతమైన శక్తికి ప్రతీక. ఈ పండుగ ద్వారా యువతరం తమ సంస్కృతి మరియు సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాయి మెరిట్ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలలోనూ చురుగ్గా పాల్గొంటారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఇవి విద్యార్థులలో సామూహిక ఐక్యత, సహకార భావాన్ని పెంపొందిస్తాయని వారు వివరించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో అద్భుతంగా తయారు చేసిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ రకాల పూలు, విత్తనాలు, గింజలు ఉపయోగించి తయారు చేసిన ఈ బతుకమ్మలు, విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయి. అలాగే, విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. పూలతో అల్లిన బతుకమ్మల చుట్టూ విద్యార్థులు ఆడిన బతుకమ్మ పాటలు, ఆటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. సంప్రదాయ బతుకమ్మ పాటలతో పాటు, పర్యావరణ పరిరక్షణ వంటి



ఆధునిక అంశాలను ఎత్తి చూపే ప్రదర్శనలు కూడా విద్యార్థులు అందించారు. ఈ సంబరాలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకొని ఆహ్లాదకరంగా మారింది. వేడుకలు విజయవంతం కావడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలు పాఠశాలలో సంస్కృతి మరియు ఆధునిక విద్య రెండింటినీ సమన్వయంగా నేర్చుకుంటున్నారని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసారు. పాఠశాల వారు ఇలా సంస్కృతికి ముఖ్యమైన ఈ పండుగను నిలబెట్టడానికి చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు.

## యువతకు అండగా తుపాకుల ఎలగొండ స్వామి

**టీ మీడియా సెప్టెంబర్ 20 ముదిగొండ:** ముత్తారం గ్రామపంచాయతీ కీ చెందిన లంజపల్లి ఉదయ్ తను కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ విషయం తుపాకుల ఎలగొండ స్వామి కి ఉదయ్ తన పరిస్థితి



గురించి చెప్పగా, పరిస్థితిని విన్న తుపాకుల ఎలగొండ స్వామి మానవత్వంతో స్పందించి నేనున్నాను అని భరోసా ఇస్తూ, చికిత్స కు సంబంధించిన ప్రతి పైసా నేనే సహాయం చేస్తానని మాట ఇచ్చి ఆ యువకుని ఆదుకున్నాడు. తుపాకుల ఎలగొండ స్వామి కి యువత పట్ల అపారమైన గౌరవం ఉన్నదని ఈ చర్య ద్వారా అర్థమవుతుంది.

## ప్రమాద బీమా వర్తింపు పై అవగాహన

**టి మీడియా, సెప్టెంబర్ 20, పినపాక ప్రతినిధి:**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 40 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తించనున్నట్లు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. శనివారం ఆయన సింగరేణి కాంట్రాక్టర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిఎండి బలరామ్, డైరెక్టర్ (పా) గౌతం పోట్రు కృషితో హెచ్ డి ఎఫ్ సి, పంజాబ్ నేషనల్ బ్యాంకులు కాంట్రాక్ట్ కార్మికులకు 40 లక్షల రూపాయల ప్రమాద బీమాకు అంగీకరించాయని, ఈనెల 25 లోగా కాంట్రాక్టు కార్మికులు పై రెండు బ్యాంకులలో ఖాతాలు తెరవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాసచారి, డీజీఎం ( పర్సనల్) ఎస్ రమేష్, డిప్యూటీ సీఎంవో జ్యోతిర్మయి, కెపియుజి మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, కొండాపురం గని మేనేజర్ నరసింహారావు, పర్సనల్ మేనేజర్ తిరుపతి, ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## 28న చలో భద్రాచలం

### -మహాసభను విజయవంతం చేయండి.

**టి మీడియా, సెప్టెంబర్ 20,భద్రాచలం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో ఈ నెల 28న జరగబోయే చలో భద్రాచలం ధర్మ యుద్ధం మహాసభ కార్యక్రమానికి సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాలు ఆదివాసి సంఘాల నాయకులు జేఏసీగా ఏర్పడి చట్టబద్ధతలేని లంబాడీ లను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే ఒకే నినాదంతో ముందుకు వెళ్లాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ చూరన్న రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసులకు విద్య, ఉద్యోగం, ఉపాధి, భూమి మా సంస్కృతి, వీటన్నిటికీ వారి వల్ల నష్టం జరుగుతున్నదని, లంబాడీలు కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మాత్రమే ఎస్టీలుగా ఉన్నారని, మిగతా రాష్ట్రాల్లో బీసీ,,ఎస్సీ, ఓబీసీలుగా గుర్తించబడి ఉన్నారనీ అన్నారు.కాబట్టి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు, సోయం బాబూరావు మాజీ ఎంపీ. సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని తెలిపారు.ప్రజా పోరాటం, రాజకీయ పోరాటం, న్యాయ పోరాటం, మరియు సంస్కృతిక పోరాటం జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు వీరభద్రం,పూనెం కృష్ణ, కుంజ శీను, పోడియం నరేందర్, ఇర్పా అనసూయ, గనిబోయిన శీను పాల్గొని వాల్ పోస్టర్లు , పాంప్లెట్లు ఆవిష్కరించారు.